# 17

# రక్తము చేత రక్షింపబడడం!

## (9:11-28)

హెబ్రీయులకు 9:11-14 ఇదివరకటి మన పాఠములోని వాక్య భాగమైన, మన ప్రస్తుతపు పాఠములోను దీన్ని చూద్దాము. ఈ ఐదు వచనాలు హెబ్రీ పత్రికలోనే ప్రధాన వచనాలు అని కొంతమంది భావిస్తారు. అవి "హెబ్రీ పత్రిక యొక్క గుండె" వంటివి అని పిలువబడుతున్నాయి.[1]

ఈ పాఠము పేరు "రక్తము చేత రక్షింపబడడం." మన వాక్య భాగంలో "రక్తం" అనే పదము పదకొండుసార్లు కనబడుతుంది. అంతేగాక ఈ వాక్య భాగంలోని – "అర్పణ," "బలి," "మరణం" వంటి రక్తం చిందించబడడాన్ని సూచిస్తున్నాయి.

కొంత మంది ఇది "క్రూరమైన మతం" అని ఆరోపించారు. కొన్ని సంవత్సరాల క్రితం, తమ పాటల పుస్తకాల నుండి "రక్తం" అనే మాటను తీసివేయాలని అమెరికాలోని ఒక ప్రముఖ మతశాఖ నిర్ణయించింది. అయితే క్రైస్తవ్యం నుండి "రక్తమును" తీసివేయడమంటే, ఒక విధంగా దానిలోని ప్రాణమును తీసివేయడమే (చూడు లేవీయకాండము 17:11). "రక్తం చిందింపకుండా పాపక్షమాపణ కలుగదు" అని హెబ్రీ గ్రంథకర్త చెప్తున్నాడు (9:22).

మన వాక్య భాగంలో పాత నిబంధనలోని రక్త బలి, అర్పణలు క్రొత్త నిబంధనలోని యేసు యొక్క బలితో పోల్చి, భేదము చూపబడ్డాయి. ఇందులోని పోలికలు, భేదములను పరిశీలిస్తుండగా, రక్తం చిందింపబడడం మరియు పాపక్షమాపణల మధ్యగల సంబంధమును మనం మరింత బాగా అర్థం చేసుకోగలం.

### పాత నిబంధన

**నియమం**

దేవునితో మానవుని సంబంధం మొదటి నుండి రక్తం చిందింపబడడం అందులోని భాగమై ఉంది.

- హేబెలు ఒక గొఱ్ఱెను బలి అర్పించాడు (ఆదికాండము 4).
- జలప్రళయం తరువాత నోవహు ఒక బలిని అర్పించాడు (ఆదికాండము 8).
- దేవునికి బలులను అర్పించుటకు అబ్రాహాము ఎన్నో బలిపీఠములను నిర్మించాడు (ఆదికాండము 12:7, 8; 13:18; 22:9).
- పస్కా గొఱ్ఱెపిల్ల (నిర్గమకాండము 12).

పాత నిబంధన అను "మొదటి నిబంధనలోనూ" రక్తం చిందింపబడిందని గ్రంథకర్త స్పష్టం చేస్తున్నాడు (హెబ్రీయులకు 9:18).

పది ఆజ్ఞలు, ధర్మశాస్త్రమును దేవుడు ఇచ్చిన తరువాత మోషే వాటిని ఒక గ్రంథపు చుట్టలో వ్రాశాడు (నిర్గమకాండము 24:4). అతడు ముగించిన తరువాత దేవుడు తమకు ఆజ్ఞాపించిన దానిని చేయుటకు తమను తాము సమర్పించుకున్నామని ఇశ్రాయేలీయులు అన్నారు. అప్పుడు ఎద్దులు బలిగా అర్పించబడ్డాయి (5 వ.). ఎద్దుల రక్తం ఆ గ్రంథం పై చల్లబడింది. అలాగే కూడిన ఇశ్రాయేలీయుల పై,[2] (8 వ.; హెబ్రీయులకు 9:19), మరియు గుడారము, దాని సంబంధ సామాగ్రిపై అది చల్లబడింది (చూడు హెబ్రీయులకు 9:21). మరియు "ఇదిగో ఈ సంగతులన్నిటి విషయమై యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని" మోషే అన్నాడు (నిర్గమకాండము 24:8).

తరువాత పదిహేను వందల సంవత్సరాలు, ధర్మశాస్త్రంలో చెప్పబడినట్లుగానే ఎన్నో రక్త బలులు అర్పించబడ్డాయి. మేకలు, కోడెల రక్తము చిందింపబడింది (హెబ్రీయులకు 9:12). కొన్ని రకాల శుద్ధీకరణాదారములలో "ఆవుదూడ బూడిదను" చల్లేవారు (13 వ.; చూడు సంఖ్యాకాండము 19:9). అన్నిటికంటే ప్రధానమైన రక్త బలి అర్పణలు ప్రతి సంవత్సరం ప్రాయశ్చిత్తపు దినమున జరిగేవి (హెబ్రీయులకు 9:25). ధర్మశాస్త్ర ప్రకారము, "సమస్త వస్తువులు రక్తముచేత శుద్ధి చేయబడును మరియు రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు" (22 వ.).

**కారణం?**

ఇలానే ఎందుకు జరగాలి? గ్రంథకర్త మనకు ఇస్తున్న ఒకే ఒక్క కారణం మన వాక్య భాగంలోని 16 మరియు 17 వచనాలు. ఇంతకు ముందు చెప్పుకున్నట్లే, "నిబంధనకు" వాడబడిన గ్రీకు పదం *వీలునామా*. ఈ పదము యొక్క ప్రాథమిక అర్థమనుసరించి, ఈ ఆఖరి నిబంధన లేదా వీలునామాను వ్రాయించిన వ్యక్తి చనిపోయేంత వరకు అది అమలు కాదని గ్రంథకర్త చెప్తున్నాడు. కాబట్టి, దేవుడు, మానవుల మధ్యనున్న నిబంధన అమలుపరచబడాలంటే మరణం అవశ్యం అని ముక్తాయిస్తున్నాడు.

హెబ్రీ గ్రంథకర్త ఇంతకుమించి ఇంక వివరించుట లేదు. జంతు బలులను గురించి బాగా తెలిసిన వారికి "ఎందుకు" అన్న దానికి వివరణ ఇయ్యవలసిన అవసరం లేదు. "రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు" (22 వ.) అని అతడు చెప్పినప్పుడు, అతని పాఠకులు అవుననే తల ఆడించి ఉంటారు. అయితే మనలో అనేకమందికి ఈ నేపథ్యం లేదు. దేవుడు ఎందుకు రక్త బలి అర్పణలు కోరాడు అని మనకు అర్థంకాదు. దేవుడు ఏమనుకుంటున్నాడో మనకు తెలియదు కానీ (యెషయా 55:8, 9) యివ్వబడిన ఆలోచనలను చూడండి, తన ప్రజల మీద కొన్ని భావములను ఉంచాలని దేవుడు అనుకుంటాడు. వారి అర్థంచేసుకోవాలని ఆయన భావిస్తాడు …

- *పాపం భయంకరమైనది.* ఇది తొందరగా క్షమించబడదు. మనం క్షమించబడాలంటే, మరణం, రక్తం చిందింపబడి ఉండాలి.
- *దేవుడు కృపగలవాడు.* పాపములను ఆయన క్షమిస్తాడు – అయితే సరియైన రక్తబలి జరగాలి.
- *రక్తం అవశ్యకం.* రక్తం చిందింపబడకుండా, పాపం క్షమించబడదు.

- *జంతువుల రక్తం సరిపడనిది.* జంతు బలులు అలా జరగుతూనే ఉండాలి (చూడు హెబ్రీయులకు 10:1-3, 11) - గతం, ఇప్పుడు, భవిష్యత్తులో చేయబోయే ప్రతి పాపమునకు ప్రాయశ్చిత్తం చేయుటకు ఒక సంపూర్ణ బలి అవసరమై ఉన్నది (చూడు 10:12). ఇది మనలను క్రొత్త నిబంధన దగ్గరకు తెస్తుంది.

## క్రొత్త నిబంధన

### పరిహారం

పాత నిబంధనలోని అనేక రక్త బలులకు భిన్నంగా క్రొత్త నిబంధనలో ఒకే ఒక్క శాశ్వత రక్త బలి ఉంది.[3] ఇది సిలువలో యేసుని బలి. బలిని వివరించుటకు గ్రంథకర్త ప్రాయశ్చిత్త దినమునకు సంబంధించి ఒక దృశ్యాన్ని కనుపరచుచున్నాడు.

ప్రాయశ్చిత్త దినమున ప్రధాన యాజకుడు అతి పరిశుద్ధ స్థలంలోకి వెళ్ళి జంతువుల రక్తమును నేరుగా పీఠముపై చల్లతాడు. అలాగే యేసు కూడా పరలోకపు అతి పరిశుద్ధ స్థలమునకు వెళ్ళి (9:24) తన రక్తమును పరలోకపు కరుణా పీఠముపై చల్లుతున్నాడు (11, 12 వచనాలు).[4] ప్రాయశ్చిత్తపు దినమునాటి (12 వ.; చూడు 7:27; 9:28; 10:10; రోమీయులకు 6:10; 1 పేతురు 3:18). యేసు ఒకదాని తరువాత మరొకటి అర్పించుటకు ముందు వెణకకు భూమికి, పరలోకమునకు వెళ్ళవలసిన అవసరం లేదు.

### ఫలితాలు

యేసుని పరిపూర్ణ బలి దేనిని పూర్తి చేసింది? "పాప నివారణ చేయుటకు ఆయన తన్నుతానే బలిగా అర్పించుకొనెను" (హెబ్రీయులకు 9:26). మొదటిగా, ఆయన మరణం పాత నిబంధనలోని నమ్మకస్థులకు రక్షణ అందించింది (హెబ్రీయులకు 9:15). పాత నిబంధనలో క్షమాపణ ఉంది. కానీ ఇది తరువాత కాలంలో క్రీస్తు మరణంపై ఆధారపడిన తాత్కాలికంగా ఏర్పాటు చేయబడిన క్షమాపణ.

ప్రాథమికంగా, మనం సువార్తకు సానుకూలంగా స్పందించుట ద్వారా యేసుని మరణం మనకు రక్షణ నిశ్చయతను అందిస్తుంది (15 వ.; చూడు 2 థెస్సలొనీకయులకు 2:14). మనలోని అపరాధ భావనను ఇది తొలగించి, "సజీవుడైన దేవుని సేవించుటకు" కావాల్సిన ప్రోత్సహాన్ని ఇస్తుంది (హెబ్రీయులకు 9:14). "నిత్యమైన స్వాస్థ్యమును" ఇది అందజేస్తుంది (15 వ.). అంతేగాకుండా ఇది క్రొత్త నిబంధనను సక్రమమని ప్రకటిస్తుంది (17 వ.). మన పక్షాన విజ్ఞాపన చేసే యేసు మన నిబంధనకు మధ్యవర్తిగానున్నాడు.

మనం ఒక్కసారే చనిపోతాము అలాగే క్రీస్తు కూడ ఒక్కసారే చనిపోయాడు అన్న ముక్తాయింపుతో మన వాక్య భాగం ముగుస్తుంది (27, 28 వచనాలు). F. F. Bruce ఈ 27 మరియు 28 వచనాలను యిలా చెబుతున్నాడు: "దైవిక నియమం బట్టి మనుష్యులు ఒక్కసారి చనిపోతారు. తరువాత తీర్పు ఉంటుంది. దైవిక నియమం ప్రకారం, క్రీస్తు కూడా ఒక్కసారే చనిపోయాడు. ఆయన మరణం ద్వారా ప్రజలందరికీ రక్షణ దొరుకుతుంది."[5]

మన వాక్య భాగం మీద Ellis Long చాలా సంవత్సరాల క్రితం Sao Paulo, Brazilలో వాక్యం బోధించాడు. అప్పుడు క్రొత్తగా రక్షించబడిన ఒక న్యాయవాది, నిల్చుని "ఇది ఎంత

అద్భుతం" అని ఆశ్చర్యంగా అన్నాడు.[6] ఇది ఎప్పుడూ, ఎప్పటికీ రక్షణను మనం అద్భుతంగా గుర్తుంచాలని ప్రార్థిద్దాము. ఇది మనకు సాధారణమైనదిగా ఉండకూడదు.

---

**ఉపదేశకులకు సూచనలు**

హెబ్రీయులకు 9:15లోని మాటలు మనకు సవాలుగా ఉన్నాయి: "మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధముల నుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము" పొందియున్నాడు. ఈ పదాలను జాగ్రత్తగా గమనించండి. ఎందుకంటే, మొదటి నిబంధన (పాత నిబంధన)లోని గ్రంథకర్తలు, దేవుడు తమ పాపములను క్షమించియున్నాడని (ఉదాహరణకు చూడు కీర్తనలు 32; 51) నమ్మేవారు. ఈ రెండు భావనలను సంధి చేయుటకు ఈ విధానాన్ని చూడండి: దావీదు కీర్తనలు 32, 51 వంటి వాక్యభాగములు *మానవుని వైపునుండి* క్షమాపణ అను అంశాన్ని అందిస్తున్నాయి. *దేవుని వైపునుండి* క్షమాపణ అను అంశాన్ని హెబ్రీయులకు 9:15 చెప్తుంది: యేసు పరిపూర్ణ బలి అర్పణను జరిగించేంత *వరకు* పాపములు పూర్తిగా క్షమించబడలేదు (చూడు ఎఫెసీయులకు 3:11; 1 పేతురు 1:19, 20). దేవుని మనస్సులో యేసు మరణిస్తాడనే విషయములో ఏ సందేహము లేదు. కావున మరణం సంభవించకముందే పాపములను దేవుడు న్యాయబద్ధంగా క్షమించగలడు.

దేవుని ప్రణాళికలో యేసుని రక్తం గురించి మరింత సమాచారం Morris Womack యొక్క "క్రీస్తు రక్తము" అనే పుస్తకంలో కనబడుతుంది.[7]

---

సూచనలు

[1]Neil R. Lightfoot, ACU extension class on Hebrews taught in Fort Worth, Texas, 12 October 1985. [2]మోషే మీ ముఖం మీద రక్తమును చిలకరించుచున్నట్లు ఊహించండి. [3]దేవుని స్తుతించడం, ఇతరులకు సహాయం చేయడం అన్నది దేవునికి బలులు అని హెబ్రీయులకు 13:15, 16లో చెప్పబడింది (చూడు రోమీయులకు 12:1, 2) – కానీ ఇవి రక్త అర్పణలు కావు. [4]యేసు భౌతికమైన రక్తమును దేవుని ఆత్మీయ పరిధిలోనికి తీసుకెళ్ళలేదు. ఇది అలంకార రూపం. [5]F. F. Bruce, *The Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 222-23. [6]Lightfoot. [7]Morris Womack, "The Blood of Christ," *The Preacher's Periodical* (now *Truth for Today*) (September 1985): 17-19.